# వినియోగదారుల పరిరక్షణ చట్టంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

గద్వాలటౌన్, డిసెంబర్ 23: జాతీయ వినియోగదారుల పరిరక్షణ చట్టం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని మహారాణీ ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంచార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ పి.నాగేశ్వర్‌రావు అధ్యక్ష తన విద్యార్థులకు వినియోగదారుల పరిరక్షణ చట్టం అనే అంశంపై ఉపన్యాస పోటీలు, క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఈ ఉపన్యాసపోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ బహుమతి చంద్రశేకర్, ద్వితీయ బహుమతి నందిని గెలుపొందగా క్విజ్‌పోటీలో మొదటి బహుమతి జగన్, రేవతి, లక్ష్మీ, షరీఫ్, సర్వేశ్వరీ, హారిక, లక్ష్మీ, లక్ష్మణ్ గ్రూప్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్ర మంలో వినియోగదారుల ఫోరం కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, కమిటి మెంబర్స్ ప్రవీణ, చిన్న బాగ్యమ్మ, నారాయణ, వెంకటేష్, అధ్యాపకులు మనోజ్‌కుమార్, హరిబాబు, సతీష్, వెంకటేష్, శంకర్, తదితర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# వినియోగదారుల చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు**



**ఉపన్యాస పోటీలో పాల్గొన్న విద్యార్థి**

గద్వాల న్యూటౌన్ : వినియోగదారుల చట్టాన్ని ప్రతీ వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు 'వినియోగదారుల పరిరక్షణ చట్టం' అనే అంశంపై ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తాము కొన్న ప్రతి వస్తువు తాలూకు రశీదును అమ్మకందారుడి నుంచి తప్పనిసరిగా పొందాలన్నారు. కొన్న వస్తువులు నాణ్యతగా లేకుంటే వినియోగదారుల ఫోరంను వినియోగదారులు ఆశ్రయించవచ్చన్నారు. వినియోగదారుల చట్టం విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఉపన్యాస పోటీ ప్రథమ విజేత చంద్రశేఖర్, ద్వితీయ విజేత నందిని, క్విజ్ ప్రథమ విజేత జట్టు, ద్వితీయ విజేత జట్టు సభ్యులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం కన్వీనర్ శివారెడ్డి, సభ్యులు ప్రవీణ, చిన్న భాగ్యమ్మ, నారాయణ, వెంకటేశ్, అధ్యాపకులు మనోజ్‌కుమార్, హరిబాబు, సతీష్, వెంకటేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

CS Scanned with CamScanner